RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

epaper.tgdailynews.com | సంపుటి : 01 సంచిక : 223 | మంగళవారం, ఆగస్టు 25, 2026 , | పేజీలు - 06 | వెల : 3/-

## అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్..

**హైదరాబాద్, ఆగస్టు 24:** సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనప్రాయంగా తెలిపారు. బ్రిటన్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని తిరిగి వచ్చిన ఆయన ఇవాళ అందుబాటులో ఉన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమావేశ మయ్యారు. అలాగే తాజా రాజకీయ పరిస్థితులపైనా వారితో చర్చించారు. కొండా సురేఖ అంశంపై ఇక ఎవరూ మాట్లాడొద్దని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇక అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజుల పాటు కొనసాగాలనే దానిపై ఇంకా తుది నిర్ణయం వెలువడాల్సి ఉంది. ఈ అంశాన్ని బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశంలో ఖరారు చేయనున్నారు. ఇక తెలంగాణలో వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు సెప్టెంబర్ లో నిర్వహిస్తామని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. గత బీఆర్ ఎస్ 10 ఏళ్ల పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై సభలో విస్తృతంగా చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అలాగే మాజీ సీఎం కేసీఆర్ కూడా అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలన్నారు. ఇక ఈ సమావేశాల్లో ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతోపాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సాగునీటి




ప్రాజెక్టులు తదితర అంశాలను చర్చించే అవకాశం ఉంది.ఇక రాష్ట్రంలో ప్రస్తుతం మారిన రాజకీయ పరిణామాలు, రగులుతున్న సామాజిక అంశాల నేపథ్యంలో సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లోనే అత్యంత కీలకంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులందరూ నియోజకవర్గాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవా లన్నారు. భూసేకరణపై నిర్లక్ష్యం వహిస్తే ప్రాజెక్టులు ఎప్పటికీ పూర్తి కావని, భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్, అటవీ అనుమతులకు సంబంధించి నిధులను వెంటనే మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

### కొండా సురేఖ అంశం క్రమశిక్షణ

## కమిటీ పరిశీలిస్తుంది

### : సీఎం రేవంత్



**హైదరాబాద్, ఆగస్టు 24:** మంత్రి కొండా సురేఖ అంశం క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ నిర్ణయాన్ని అందరూ అంగీకరించాల్సిందేనని పేర్కొ న్నారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా కొండా సురేఖ అంశంపై స్పందించారు. అధిష్ఠానం నిర్ణయానికి ఎవరైనా కట్టుబడి ఉండాల్సిందేనని పేర్కొన్నారు.అంతర్గత వ్యవహారాలపై మాట్లాడనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఊహాజనిత కథనాలపై స్పందించనని సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. ఈ సమావేశంలో తన అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంపై ఆయన ఘాటుగా స్పందించారు. దురుద్దేశపూర్వకంగానే తన అమెరికా పర్యటనను కేంద్రం తిరస్కరించిందని తెలిపారు.మరో వైపు మంత్రి కొండా సురేఖ జన్మదినం సందర్భంగా గీసుకొండలో ఆమె అభిమానులు వేడుకలు నిర్వహించారు. దీనికి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి.దీనిపై క్రమశిక్షణ కమిటీ కూడా స్పందించింది.

దాంతో ఆ కమిటీకి కొండా సురేఖ వరుసగా రెండు లేఖలు రాశారు.

### 22 పై కొత్త కథలు అల్లి ప్రజలను

## భయపెడుతున్న ప్రతిపక్షాలు

### : మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, ఆగస్టు 24:** హైదరాబాద్‌లో 22ఏూపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయంటూ ప్రతిపక్షాలపై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లా డుతూ.. 22పై కొత్త కథలు అల్లి ప్రజలను భయపెడుతున్నాయని ఆయా పార్టీలపై మండిపడ్డారు. గతంలో రిలాక్స్ ఇచ్చిన వాటికి క్లియరెన్స్ ఇచ్చామని తెలిపారు. నిజమైన (జెన్యూన్‌గా) వాటిలో 98 శాతం రిజిస్ట్రేషన్ చేశామన్నారు. చేయలేనివి చేయలేమని తేల్చి చెప్పామని వివరించారు.అయితే టోల్ ఫ్రీ నంబర్ పని చేయడం లేదంటూ ప్రతిపక్షాలు చేస్తున్న వాదనను మంత్రి పొంగులేటి ఖండించారు. అందులో వాస్తవం లేదని చెప్పారు. ఇప్పటి వరకు ఈ టోల్ ఫ్రీ నంబర్‌కు 1,162 కాల్స్ వచ్చాయని పేర్కొన్నారు. అందులో రిపీటెడ్ కాల్స్ తొలగిస్తే.. 980 వచ్చాయన్నారు. వాటిలో 547 వ్యవసాయానికి అనుబంధమైనవి, 433 వ్యవసాయేతర కాల్స్ అని వివరించారు. రిజిస్ట్రేషన్ కాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## నా పర్యటనను అడ్డుకోవడం

## తెలంగాణ ప్రజలను అవమానించడమే

### : సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 24:** వికసిత్ భారత్ 2047లో భాగంగా తెలంగాణ రైజింగ్ 2047ను ప్రకటించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(సోమవారం) మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ట్రిలియన్ డాలర్ల ఎకానమీ తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విదేశీ పెట్టుబడుల ఆకర్షణ ద్వారా తెలంగాణ ఆర్థిక పురోభివృద్ధి దిశగా వెళ్లాలనేదే తమ యోచన అని పేర్కొన్నారు. పెట్టుబడుల సాధన కోసమే విదేశీ పర్యటనకు సంకల్పించామని వివరించారు. అయితే, దురుద్దేశపూర్వకంగా తన అమెరికా పర్యటనను కేంద్రం తిరస్కరించిందని ఆరోపించారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరించాలనేదే సమాఖ్య స్ఫూర్తి అని తెలిపారు.టీబీజేపీ నేతలు వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని



సీఎం మండిపడ్డారు. విచక్షణ కోల్పోయి ప్రభుత్వం, తన అధికారిక పర్యటనలపై బీజేపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. బీజేపీ నేతలపై ఆరోపణలు చేయదలచుకోలేదని.. ఎందుకంటే వారికి ఆ స్థాయి లేదంటూ వ్యాఖ్యానించారు. పెట్టుబడుల సాధన కోసం గతంలోనూ విదేశీ పర్యటనకు వెళ్లామని వివరించారు. ఢిల్లీలో ఉన్న కొందరు బీజేపీ నేతలు కేంద్రాన్ని తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. తన అధికారిక పర్యటనపై కేంద్రానికి అవాస్తవాలు చెప్పారని మండిపడ్డారు.విదేశాల్లో పెట్టుబడులను ఆకర్షించాలని సంకల్పించాం..'మేము ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నాం. నా పర్యటన పూర్తి వివరాలు కేంద్రానికి ఇచ్చాం. విద్య, క్రీడల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించాలని సంకల్పించాం. అమెరికా పర్యటనలో ప్రఖ్యాత యూనివర్సిటీలు, పెట్టుబడిదారులను కలుస్తామని కేంద్రానికి చెప్పాం. రాజకీయ కారణాల వల్ల అనుమతి నిరాకరిస్తున్నట్లు కేంద్ర విదేశాంగశాఖ మాకు బదులిచ్చింది. ఇంగ్లండ్ పర్యటనకు అనుమతి ఇచ్చారు.. అమెరికా పర్యటనను అనుమతిచ్చారు.

### మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై నివేదిక

## సిద్ధం చేసిన క్రమశిక్షణ కమిటీ

**హైదరాబాద్, ఆగస్టు 24 :** తెలంగాణ మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ నివేదిక సిద్ధం చేసింది. ఈ నివేదికను తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఈ కమిటీ ఇవ్వనుంది. ఈ క్రమంలోనే కొండా సురేఖపై చర్యలకు రంగం సిద్ధమైనట్లు సమాచారం.కొండా సురేఖతో పాటు మరో ఇద్దరి వ్యవహారంపై కఠిన నిర్ణయం తీసుకునేలా క్రమశిక్షణ కమిటీ సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. ఈరోజు (సోమవారం) సాయ ంత్రం ఈ నివేదికను ఏఐసీసీకి మహేశ్ గౌడ్ పంపనున్నారు. ఆమె వివరణకు క్రమశిక్షణ కమిటీ సంతృప్తి వ్యక్తం చేయలేదని సమాచారం.కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణ కమిటీ సిఫారసు చేసింది. సీఎం రేవంత్‌రెడ్డిపై ఆమె కూతురు సుస్మిత



ఆరోపణలు చేస్తే సహజ న్యాయ సూత్రం ప్రకారం సురేఖ ఖండించాల్సి ఉందని.. కానీ అలా చేయలేదని ఈ కమిటీ అభిప్రా యపడింది. సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వం, పార్టీపై ఎవరు తప్పుడు మాటలు మాట్లాడినా తప్పనిసరిగా చర్యలు ఉండాల్సిందేనని ఈ కమిటీ స్పష్టం చేసింది. గతంలో కొండా సురేఖను కాపాడానని, ఇక తానేమీ చేయలేనని మహేశ్ గౌడ్ ఇటీవల స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

సీఎం రేవంత్‌రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా పరిణామాలపై ఇరువురు నేతలు ఈ సమావేశంలో చర్చిస్తున్నారు. ఇటీవల భట్టితో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి భేటీ అయ్యారు. కొండా సురేఖ అంశంపై సీఎం రేవంత్, భట్టి విక్రమార్క చర్చించనున్నట్లు సమాచారం.

## జాబ్ నోటిఫికేషన్లు నిల్..

### లిక్కర్ నోటిఫికేషన్లు మాత్రం ఫుల్


### : హరీశ్ రావు



**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం కొత్తగా 121 రకాల మద్యం బ్రాండ్లకు నోటిఫికేషన్ ఇవ్వడంపై బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో ఉద్యో గాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వకుండా.. మద్యం బ్రాండ్లకు మాత్రం నోటిఫికేషన్లు జారీ చేస్తు న్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.'జాబ్ నోటిఫికేషన్లు నిల్.. లిక్కర్ నోటిఫికేషన్లు మాత్రం ఫుల్' అంటూ హరీశ్ రావు ఎద్దేవా చేశారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టకుండా మద్యం వ్యాపారంపై ఎందుకు అంత ఆసక్తి చూపుతోందని ప్రశ్నించారు.రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని హరీశ్ రావు పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం లిక్కర్ అమ్మకాలపైనే ఎక్కువ శ్రద్ధ చూపుతోందని ఆయన ఆరోపించారు.

### సెప్టెంబర్ 3న కోర్టు కీలక తీర్పు!

## డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్ రద్దు?




**అమెరికా:** అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వేలాది మంది భారతీయ విద్యార్థులతో పాటు ప్రపంచ నలుమూలల నుంచి వచ్చిన అంతర్జాతీయ విద్యార్థులకు సెప్టెంబర్ 3, 2026 అత్యంత కీలకమైన రోజుగా మారింది. అమెరికా అంతర్గత భద్రతా విభాగం తీసుకొచ్చిన కొత్త వీసా నిబంధనలకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై ఫెడరల్ కోర్టు ఈ రోజున కీలక విచారణ జరపనుంది.దశాబ్దాలుగా అమలులో ఉన్న 'డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్' విధానాన్ని రద్దు చేస్తూ, విద్యార్థుల వీసాలపై నిర్దిష్ట ముగింపు తేదీలను (ఫిక్స్డ్ గడువు) విధించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కొత్త నిబంధన అమలైతే విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడుతుందని యూనివర్సిటీలు, విద్యార్థి సంఘాలు కోర్టును ఆశ్రయించాయి.గత నాలుగు దశాబ్దాలుగా అమెరికాకు వెళ్లే ఎఫ్-1 (ఫ్-1), జే-1 (జీ-1) వీసాదారులు తమ చదువు లేదా రీసెర్చ్ పూర్తయ్యే వరకు ఎలాంటి కాలపరిమితితో సంబంధం లేకుండా దేశంలో ఉండేందుకు 'డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్' నిబంధన ఉపయోగపడేది. కానీ, జూలై 17న డెహెచ్ఎస్ ప్రకటించిన కొత్త రూల్ ప్రకారం ఇకపై విద్యార్థులకు కచ్చితమైన గడువు మాత్రమే ఇస్తారు.చదువు పూర్తి కావడానికి అదనపు సమయం కావాలంటే 'యుఎస్‌సీఐఎస్' మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి.

### డేటా ఆధారిత పాలనను మరింత

## బలోపేతం చేయాలి

### : సీఎం చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 24:** డేటా ఆధారిత పాలనను మరింత బలోపేతం చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సోమవారం రాజధాని అమరావతిలోని సచివాలయంలో ఆయన అధ్యక్షతన రియల్ టైమ్ గవర్నెన్స్ పై ఉన్నతస్థాయి సమీక్ష చేపట్టారు. అలాగే సచివాలయంలో పై మంత్రులు, అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అమలుపై సమీక్షించారు.అలాగే 'మన




మిత్ర' సేవలపై చర్చించారు. ప్లాట్‌ఫామ్ పని తీరును కూడా సీఎం చంద్రబాబు సమీక్షించారు.ద్వారా ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షించారు. ఆస్పత్రుల డేటా విశ్లేషణపై ఆ శాఖ అధికారులతో చర్చించారు. సేవల పనితీరుపై సమీక్షించారు. ప్రక్రియ పురోగతిపై సీఎం ఆరా తీశారు.ఈ సందర్భంగా రిజిస్ట్రే షన్లు, రీ-సర్వే అంశాలపై అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. పురోగతిని కూడా సమీక్షించారు. రేషన్ పంపిణీ డేటా విశ్లేషణపై అధికారులతో చర్చించారు. ఈ సమీక్షకు రెవెన్యూ, విద్య, వ్యవసాయ శాఖల ఉన్నతాధికారుల హాజరయ్యారు.

# జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలు

- ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో నూతన తరాన్ని ప్రోత్సహిస్తాం అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం
- సెప్టెంబర్ 9న 'చలో వరంగల్' మహాసభను విజయవంతం చేద్దాం..
- వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు



**వికారాబాద్, ఆగస్టు 25 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమంలో నూతన తరాన్ని ప్రోత్సహిస్తూ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా నూతన కమిటీలను ఎన్నుకున్నట్లు నాయకులు తెలిపారు. ఆదివారం వికారాబాద్ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ మండల ఇంచార్జి చిట్టి గిద్ద కిష్టయ్య మాదిగ ఆధ్వర్యంలో, ఆయన అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ వికారాబాద్ మండల కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు.? ఈ సమావే శానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా ఇంచార్జి (రాష్ట్ర కార్యదర్శి) గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, జిల్లా మాజీ అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, మరియు జిల్లా సీనియర్ నాయకులు గుట్టకింది రవి మాదిగ హాజరై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**– ఎమ్మార్పీఎస్ వికారాబాద్ మండల నూతన కార్యవర్గం..**

మండల అధ్యక్షుడు నాగారం ప్రవీణ్ మాదిగ, అధికార ప్రతినిధులు మాదిగ, నాగారం అరుణ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి ఆర్. బాలు మాదిగ,ఉపాధ్యక్షులు విక్రమ్ మాదిగ, మాదిగ, అశోక్ మాదిగ,కోశాధికారి పి. రమేష్ మాదిగ, కార్యదర్శులు కె. పోషయ్య మాదిగ, కార్తీక్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, సహాయ కార్యదర్శి ఆనంద్ మాదిగ, ఎన్నుకోవడం జరిగింది. మహాజన సోషలిస్టు వికారాబాద్ మండల అధ్యక్షుడిగా బక్క యాదయ్య మాదిగ, ను ఎన్నుకోవడం జరిగింది.

**– వికారాబాద్ మండల ఎంఎస్ఎఫ్ నూతన కార్యవర్గం**

వికారాబాద్ మండల ఎంఎస్ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం మండల అధ్యక్షుడు ఆర్. చరణ్ మాదిగ, అధికార ప్రతినిధి, పవన్ కుమార్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ మాదిగ, ప్రధాన కార్యదర్శులు మహేందర్ మాదిగ, ఆర్. అరుణ్ మాదిగ, కార్యదర్శి సంతోష్ మాదిగ, ఎన్నుకోవడం జరిగింది.అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, జిల్లా మాజీ అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, గుట్టకింది రవి మాదిగ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి అందాలని వారు సూచించారు. మాదిగ జాతిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకురావడమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు గత 32 సంవత్సరాలుగా అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు.?ఎమ్మార్పీఎస్ లక్ష్యం అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమేనని, మాదిగ జాతి హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం సాగుతున్న ఈ పోరాటానికి వికారాబాద్ మండలం నుంచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. అలాగే రాబోయే సెప్టెంబర్ 9న వరంగల్ వేదికగా జరగనున్న ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభను వికారాబాద్ మండల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ?అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి నియామక పత్రాలను అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. మండల వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడాలని నూతన కమిటీ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా నాయకురాలు పుష్ప రాణి మాదిగ, పద్మమ్మ, జిల్లా సీనియర్ నాయకులు గుట్టకింది రవి కుమార్ మాదిగ, యేసు మాదిగ, సుధాకర్ మాదిగ, శేఖర్ మాదిగ, ప్రసాద్ మాదిగ, శ్రీను మాదిగ, రాంచందర్ మాదిగ, సుధాకర్ మాదిగ, వి హెచ్ పి ఎస్ నాయకులు రాజు మాదిగ, నవీన్ కుమార్ మాదిగ, రమేష్ మాదిగ, బందయ్యా మాదిగ, రామచంద్రి, వికాస్ మాదిగ, భాను ప్రసాద్, నంది కిశోర్, జైదుపల్లి యాదయ్య, కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల హత్య కేసులో నిందితురాలు ఆత్మహత్య



**బంట్వారం, ఆగస్టు 25 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం యాచారం గ్రామానికి చెందిన సురేఖ అనే నర్సు సంగారెడ్డి లోని ఒక ప్రైవేట్ వసతి గృహంలో ఆత్మహత్య చేసుకుంది. ?ఆరు నెలల క్రితం ప్రియుడి కోసం కన్న తల్లిదండ్రులకు మత్తు మందు ఇచ్చి హత్య చేసిన కేసులో సురేఖ నిందితురాలిగా ఉంది. ఈ కేసులో జైలు శిక్ష అనుభవించిన ఆమె, ఇటీవల బెయిల్‌పై బయటకు వచ్చింది. జైలు నుండి వచ్చినప్పటి నుండి సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ వసతి గృహంలో నివాసముంటోంది. ?ఆమె గతంలో తల్లిదండ్రుల హత్యకు ఉపయోగించిన మత్తు మందునే తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ విషయమై సంగారెడ్డి పోలీసులు ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఆత్మహత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గుండెపోటుతో పెద్ద రామ్ చర్ల గ్రామ సర్పంచ్ మృతి...!

- పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు...!!



**జనగామ, ఆగస్టు 24 :** జనగామ జిల్లా జనగామ మండలం పెద్ద రాంచర్ల సర్పంచ్ వల్లాల మల్లేశం గుండెపోటుతో మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.విషయం తెలుసుకున్న యాదగిరిగుట్ట ట్రస్టు బోర్డు సభ్యులు... డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# గురువుపై దాడి సమాజానికి తీవ్ర ప్రమాదకరం

- తరగతి గదుల్లో క్రమశిక్షణ, మహనీయుల చరిత్రలు బోధించాలి.
- ప్రధానోపాధ్యాయురాలి దారుణ హత్యపై సంతోష్ తీవ్ర దిగ్భ్రాంతి
- నిందితులను కఠినంగా శిక్షించాలి డీసీఎంఎస్ సంతోష్ డిమాండ్



**పరిగి, ఆగస్టు 25 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ఉపాధ్యాయురాలి దారుణ హత్యపై పరిగి డీసీఎమ్ఎస్ సంతోష్ తీవ్ర ఆగ్రహం, ?నల్గొండ జిల్లా కొండమ ల్లేపల్లిలోని నాగార్జున పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూపారెడ్డి దారుణ హత్యకు గురికావడంపై పరిగి డీసీఎమ్ఎస్ సంతోష్ తీవ్ర దిగ్భ్రాంతి, నిరసన వ్యక్తం చేశారు. విద్యాబుద్ధులు నేర్పించి, సమాజానికి మంచి పౌరులను అందించే గురువుపైనే ఇద్దరు విద్యార్థులు ఇటువంటి దారుణానికి ఒడిగట్టడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని పేర్కొన్నారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తరగతి గదుల్లో ప్రతి ఉపాధ్యాయుడూ విద్యార్థులకు మహనీయుల జీవిత చరిత్రలను వివరిస్తూ, క్రమశిక్షణను నూరిపోయాలని స్పష్టం చేశారు. పాఠశాలల్లో పిల్లలకు చదువుతో పాటు మంచి నడవడికను, నైతిక విలువలను నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాద కద్రవ్యాల ప్రభావం, వ్యసనాలు, విలాసవంతమైన సంస్కృతికి అలవాటు పడడం వల్లే నేటి తరం దారితప్పుతోందని, ఇది సమాజ భవిష్యత్తుకే పెద్ద ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ?పాఠశాలల పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఈ దారుణానికి పాల్పడిన నిందితులపై చట్టప్రకారం అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం గమనిస్తూ ఉండాలని, కేవలం ర్యాంకుల కోసమే కాకుండా జీవిత విలువలు నేర్పించే విద్యను అందించాలని పిలుపునిచ్చారు. రూపారెడ్డి కుటుంబానికి డిసిఎంఎస్ సంతోష్ తన గాఢ సానుభూతిని తెలియజేశారు.

# సంపాదన దాహం.. జనం ప్రాణాలతో చెలగాటం..

- భూగర్భంలోకి వదులుతున్న విషపు నీరు
- మిల్లు రాక్షసత్వానికి అడ్డుకట్ట ఏదీ..
- నిమ్మకు నీరెత్తినట్లు అధికారుల తీరు
- దివ్య శక్తి పేపర్ మిల్లు యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి..
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన రైతులు జోసెఫ్, బాలరాజు



**కొందుర్గు ఆగస్టు 25 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** కంపెనీల యాజమాన్యాలు కోట్లు సంపాదించాలనే ధ్యాసలో పడి, కాలుష్య నియంత్రణ ప్రమాణాలను గాలికి వదిలేస్తున్నాయి. వ్యర్థ నీటిని శుద్ధి చేయడానికి అయ్యే ఖర్చును ఆదా చేసుకోవడానికి భూగర్భంలోకి నేరుగా విషపు నీటిని పంపడం అత్యంత దారుణమైన నేరం. నేల, నీరు, గాలి..ఈ మూడింటినీ విషపూరితం చేస్తే రేపు ఆ ప్రాంతంలో మనుషులు ఎలా బతుకుతారనే కనీస బాధ్యత కూడా లాభాల వేటలో కొట్టుకుపోతోంది. అధికారుల నిఘా, కఠిన చర్యలు లేకపోవడం వల్లే ఇలాంటి కంపెనీల యజమానులకు భయం లేకుండా పోతోంది. ప్రజావాణిలో రైతులు గొంతు విప్పడం మంచి పరిణామం. ఇలాంటి అక్రమాలపై బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించినప్పుడే మిగతా కంపెనీలకు భయం ఉంటుంది. ?రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల పరిధిలో దివ్య శక్తి పేపర్ మిల్ యాజమాన్యం తీరుపై స్థానిక రైతులు, ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ వ్యవసాయ పొలాలను పూర్తిగా నాశనం చేస్తున్న దివ్య శక్తి పేపర్ మిల్లుపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతు నాయకులు జోసెఫ్, బాలరాజు డిమాండ్ చేశారు. సోమవారం 'ప్రజావాణి' కార్యక్ర మంలో వారు అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. రైతులు జోసెఫ్, బాలరాజు అందజేసిన ఫిర్యాదును స్వీకరించిన జిల్లా అధికారులు దీనిపై సమగ్ర విచారణ జరిపి, కాలుష్య నియంత్రణ మండలి నివేదికల ఆధారంగా కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ?రైతులు జోసెఫ్, బాలరాజు, మాట్లాడుతూ.. దివ్య శక్తి పేపర్ మిల్లు నుంచి వెలువడుతున్న రసాయనాలతో కూడిన ద్రవ్య వ్యర్థాలు, విషపూరిత నీరు ప్రతి నిత్యం మా పంట పొలాల్లోకి చేరుతోంది. ఈ విషపు నీటి వల్ల ఎకరాల కొద్దీ పంటలు నిలువునా ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్నాం. పంటలు పండక, పెట్టుబడులు రాక ఆర్థికంగా కుప్పకూలిపోతు న్నాం.ఇంతటితో ఆగకుండా మిల్లు యాజమాన్యం అత్యంత ప్రమాదకరమైన రీతిలో బోర్ కేసింగ్ పైపుల ద్వారా రసాయన విషపు నీటిని భూగర్భంలోకి పంపు తోంది. దీనివల్ల చుట్టుపక్కల ఉన్న భూగర్భ జలాలు పూర్తిగా విషపూరితంగా మారిపోయాయి. తాగునీరు కూడా కలుషితమై ప్రజలు, పశువులు తీవ్ర అస్వస్థతకు గురవుతు న్నారు. ?అధికారుల కళ్ల ముందే ఇదంతా జరుగు తున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉంది. కాలుష్యం కక్కి ప్రజలను రోగాల బారిన పడేస్తున్న ఈ కంపెనీపై వెంటనే కఠిన చర్యలు తీసుకుని, మిల్లును శాశ్వతంగా మూసివేయాలి.

**– పొగ కాలుష్యంతో స్థానికుల అస్వస్థత..**

పేపర్ మిల్లు నుంచి వ్యర్థ నీరే కాకుండా, విచ్చలవిడిగా విష పూరిత పొగను వదులుతుండటంతో కొందుర్గ్ మండల పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఊపిరితిత్తుల సమస్యలు, శ్వాసకోశ రోగాలబారిన పడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బచ్చన్నపేటలో కర్రె సత్తన్న తల్లి మృతి...!

దశ దినకర్మలో పలువురు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జోహార్లు అర్పించారు...!!




**జనగామ/ బచ్చన్నపేట, ఆగస్టు 24** ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ (ఋూా) పూర్వ నాయకులు, తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర కో –ఆర్డినేటర్ కర్రే సత్తన్న తల్లి కర్రే యల్లమ్మ ఇటీవల మరణించారు. ఈరోజు జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రం లో యల్లమ్మ దశ దిన కర్మ సందర్భంగా ఋూా పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, ఋూా పూర్వ నాయకులు, ఋూ×(మీా) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గడ్డం సదానందం, ఋూా మాజీ రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల శ్రీనివాస్ రావు, ఋూా మాజీ రాష్ట్ర కార్యదర్శి శీలం స్వామి గార్లు హాజరై యల్లమ్మ చిత్ర పటం వద్ద పుష్పంజలి ఘటించి జోహార్లు అర్పించారు.

## జిల్లాలో భారీగా

# స్త్రీనిధి నిధుల గోల్‌మాల్

- రశీదులున్నాయి.. రికార్డులు లేవు..
- మహిళల కష్టం పక్కదారి.. రికార్డుల్లో ఇంకా బకాయిలే..
- జిల్లా అధికారుల పొంతన లేని సమాధానాలు
- అధికారుల తీరుపై మహిళా సంఘాల ఆగ్రహం..




**పరిగి, ఆగస్టు 25 ( తెలంగాణ డైలి న్యూస్ ):**
వికారాబాద్ జిల్లా పరిధిలోని పలు మండలాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల ఉపాధి, పురోగతి కోసం ప్రభుత్వం అందిస్తున్న స్త్రీనిధి రుణాల వసూళ్లలో భారీ అవినీతి అక్రమాలు వెలుగుచూడటం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. నిరుపేద మహిళలు తమ కుటుంబ అవసరాలు, చిన్న తరహా వ్యాపారాల కోసం తీసుకున్న రుణాలకు సంబంధించి ప్రతినెల కష్టపడి చెల్లించిన వాయిదాల సొమ్ము బ్యాంకు ఖాతాలకు చేరకపోవడంతో కోట్ల రూపాయల నిధులు పక్కదారి పట్టినట్లు స్పష్టమవుతోంది. క్రమం తప్పకుండా డబ్బులు కట్టినా రికార్డుల్లో మాత్రం ఇంకా బకాయిలు, ఉన్నట్లు చూపిస్తుండటంతో మహిళలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దీనివల్ల భవిష్యత్తులో తమకు కొత్త రుణాలు రావని వాపోతున్నారు. ఈ కుంభకోణంలో కేవలం గ్రామ, మండల స్థాయి సిబ్బందే కాకుండా జిల్లా స్థాయి అధికారుల ప్రమేయం కూడా ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులను వివరణ కోరగా వారు పొంతన లేని సమాధానాలు చెప్పడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది. తమ పేరిట ఉన్న నకిలీ బకాయిలను వెంటనే రికార్డుల నుంచి తొలగించి తమకు న్యాయం చేయాలని, ఈ కుంభకోణానికి బాధ్యులైన ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

**– పోలీసులను ఆశ్రయించిన బాధితులు.. నెపం ఒకరిపై ఒకరు**
ఈ నిధుల దుర్వినియోగంపై చౌడాపూర్, దోమ మండలాల్లో పరిస్థితులు మరింత తీవ్రంగా మారాయి. అక్కడ మహిళలు ఏకంగా పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ?దోమ మండలంలో గతంలో పనిచేసిన వీఏఓ, రాజీనామా చేసి వెళ్లిపోగా, ప్రస్తుతం ఆమె స్థానంలో మరొక వీఏఓ పనిచేస్తున్నారు. పలు గ్రామాల్లో మహిళా సంఘాల వద్ద వసూలు చేసిన డబ్బులను వీరిద్దరూ బ్యాంకులో జమ చేయలేదనే విషయమై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, బాధితులకు న్యాయం జరగకపోగా.. గతంలో పనిచేసిన వీఏఓ, ప్రస్తుతం పనిచేస్తున్న వీఏఓ ఒకరిపై ఒకరు నెపం నెట్టేసుకుంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీనితో అసలు తమ డబ్బులు ఏమయ్యాయో తెలియక బాధిత మహిళలు తీవ్ర అయోమయంలో పడ్డారు.

**పరిగి, కుల్కచర్ల, పూడూర్ మండలాల్లోనూ అదే పరిస్థితినా..?**
చౌడాపూర్, దోమ మండలాల్లో స్త్రీనిధి నిధుల కుంభకోణం వెలుగుచూడ టంతో, ఇప్పుడు జిల్లాలోని పరిగి, కుల్కచర్ల, పూడూర్ మండలాల్లోనూ ఇదే తరహా అక్రమాలు జరిగాయా అనే తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
ఈ మండలాల్లోని పలు గ్రామాల్లో పొదుపు సంఘాల మహిళలు ప్రతినెల క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లిస్తున్నప్పటికీ, బ్యాంకు రికార్డుల్లో మాత్రం భారీగా బకాయిలు చూపిస్తుండటంతో బాధితులు దిగ్భ్రాంతికి గురవు తున్నారు. ఇక్కడి మండలాల్లో కూడా ఒక్కో చోట ఏకంగా కోట్ల రూపాయల మేర స్త్రీనిధి సొమ్ము పక్కదారి పట్టి ఉండవచ్చని గ్రామాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. బాధ్యులైన క్షేత్రస్థాయి సిబ్బందితో పాటు, పర్యవేక్షణ లోపించిన ఉన్నతాధికారుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పరిగి, కుల్కచర్ల, పూడూర్ మండలాల్లో తక్షణమే సమగ్ర విచారణ జరిపి నిజా నిజాలు తేల్చాలని స్థానిక మహిళా సంఘాలు కోరుతున్నాయి.

**– బ్యాంకు రికార్డుల్లో తీవ్ర వ్యత్యాసాలు**
సంఘాల మహిళలు ప్రతినెల క్రమం తప్పకుండా తమ వద్ద ఉన్న పొదుపు, వసూళ్ల సొమ్మును సంబంధిత సిబ్బందికి అందజేశారు. కానీ ఆ మొత్తాన్ని బ్యాంకుల్లో జమ చేయాల్సిన సిబ్బంది, తమ సొంత ప్రయోజనాల కోసం వాడుకున్నారనే విషయం ఆలస్యంగా బయటపడింది. మహిళల దగ్గర రసీదులు ఉన్నప్పటికీ, బ్యాంకు రికార్డుల్లో మాత్రం వారి ఖాతాలు బకాయిలు ఉన్నట్లు చూపిస్తున్నాయి. ప్రతినెల పైస పైస కూడబెట్టి కట్టినప్పటికీ తమను 'డిఫాల్టర్లు'గా చూపిస్తుండటంతో, భవిష్యత్తులో మళ్లీ స్త్రీనిధి రుణాలు పొందే అర్హత కోల్పోతామని మహిళలు తీవ్ర వేదనకు గురవుతున్నారు.

**– అధికారుల పాత్రపై వెల్లువెత్తుతున్న అనుమానాలు**
ఈ భారీ నిధుల గోల్‌మాల్ వెనుక కేవలం గ్రామ, మండల స్థాయి సిబ్బంది మాత్రమే ఉన్నారా లేక జిల్లా స్థాయి ఉన్నతాధికారుల హస్తం కూడా ఉందా అనే బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కోట్ల రూపాయల లావాదేవీలు పక్కదారి పడుతున్నా జిల్లా స్థాయి అధికారులు ఎందుకు గుర్తించలేకపోయారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అంతేకాకుండా, ఈ అవినీతిపై జిల్లా స్థాయి అధికారులను వివరణ కోరగా వారు పరస్పర విరుద్ధమైన, పొంతన లేని సమాధానాలు చెప్పడం ప్రజల్లో, బాధిత మహిళల్లో మరింత ఆగ్రహాన్ని పెంచుతోంది. విచారణను క్షుణ్ణంగా జరిపి, ఈ కుంభకోణంతో సంబంధం ఉన్న అసలు సూత్రధారులను బయటకు తీసి, తమ పేరిట ఉన్న నకిలీ బకాయిలను వెంటనే సరిచేయాలని బాధిత మహిళలు కోరుతున్నారు.

## చిట్టోజిపల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హరితహారం




**చేగుంట, ఆగస్టు 24**
చేగుంట మండలం చిటోజి పల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా చిట్టోజిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో 50 మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలు నాటి సంరక్షించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.ఎన్విరాన్మెంట్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ లయన్ ఒంటరి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ రాజనకు రామచంద్రం, హెల్త్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ లయన్ స్వర్గం సిద్ధరాములు, సభ్యులు మామిడాల యాదగిరి, పులబోయిన రవికుమార్, గుండ్ల సంపత్, సర్పంచ్ మద్ది లక్ష్మీనరసయ్య, ఉప సర్పంచ్ మడిగల రాజు, కార్యదర్శి రమేష్, చిన్న బాలు వెంకటేష్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రూ.12 లక్షల విరాళం



**జిన్నారం, ఆగస్టు 24:**
ప్రజాసేవతో పాటు ఆధ్యాత్మిక సేవలోనూ తనదైన ముద్ర వేస్తున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. జిన్నారం మున్సిపల్ కేంద్రంలో మాల సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణ పనులకు ఆయన తన సొంత నిధుల నుంచి రూ.12 లక్షల భారీ విరాళాన్ని అందజేశారు. సోమవారం నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, ఆలయ కమిటీ సభ్యులకు నగదును అందజేసి ఈనెల 30న జరిగే ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయాలు ప్రజలను ఏకం చేసే సామాజిక వేదికలని, నియోజకవర్గంలో ఇప్పటివరకు సొంత నిధులతో 200లకు పైగా ప్రార్థనా మందిరాలను నిర్మించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు జనార్ధన్, కుమార్ గౌడ్, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, నాయకులు వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్పంచులు అంటే లెక్క లేదా..

- ఇందిరమ్మ కమిటీల పేరిట కాంగ్రెస్ నాయకుల పెత్తనం
- గ్రామపంచాయతీలకేది గౌరవం..
- గ్రామసభలు లేకుండా ఇళ్ల కేటాయింపా..
- ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన జిల్లా సర్పంచుల సంఘం




**పరిగి, ఆగస్టు 25 ( తెలంగాణ డైలి న్యూస్ ):**
ఇందిరమ్మ కమిటీల పేరిట అక్రమాలు, స్థానిక ప్రజాప్రతినిధులకు తీవ్ర అవమానం ?కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై వికారాబాద్ జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు బోయిని రాములు, పరిగి మండల అధ్యక్షులు మాణిక్యం ధ్వజం వికారాబాద్ జిల్లా ?పరిగి ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతిపత్రం అందజేసిన సర్పంచ్‌ల సంఘం నాయకులు. ?ఇందిరమ్మ కమిటీల పేరుతో గ్రామంలో అంతా మేమే అన్నట్టు ప్రవర్తిస్తూ, అర్హులైన నిజమైన నిరుపేదలకు కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్లను కట్టబెడుతున్నారని వికారాబాద్ జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు బోయిని రాములు, పరిగి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మాణిక్యం తీవ్ర స్థాయిలో ఆరోపించారు. స్థానికంగా ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచ్‌లను ఏమాత్రం లెక్కచేయకుండా, కాంగ్రెస్ అధికార పార్టీ నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ?ఈ సందర్భంగా సోమవారం పరిగి ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతిపత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇళ్లు లేక ఎందరో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని, అలాంటి అర్హులైన నిరుపేదలను పూర్తిగా పక్కనబెట్టి కేవలం రాజకీయ లబ్ధి కోసమే అధికార పార్టీ కార్యకర్తలకు ఇళ్లను కట్టబెడుతున్నా రని నాయ కులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ సంక్షేమ పథకం అమలు చేయాలన్నా స్థానికంగా ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజాప్రతి నిధుల ద్వారానే జరగాలని, కానీ ఇందిరమ్మ కమిటీల పేరుతో సర్పంచ్‌ల అధికారాలను లాక్కుంటూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.

**– పారదర్శకత శూన్యం.. గ్రామసభలు ఏవి?**
ఇళ్ల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత పూర్తిగా లోపించిందని, గ్రామసభలు నిర్వహించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయడమేనని తెలిపారు. గ్రామంలో ప్రతి చిన్న పనికి, చివరికి ఇళ్ల నిర్మాణానికి అవసరమైన నీటి వినియోగానికి కూడా గ్రామపంచాయతీ సర్పంచ్‌ల సహకారం తప్పనిసరి. కానీ నిజమైన నిరుపేద అర్హులను ఎంపిక చేసే విషయంలో మాత్రం అధికార పార్టీ నాయకులకు పెత్తనం ఇస్తూ.. సర్పంచ్‌లను కనీసం సంప్రదించకపోవడం దారుణమన్నారు.

**– ఉన్నత స్థాయి విచారణకు డిమాండ్**
తక్షణమే పరిగి మండలంలో జరుగుతున్న ఈ అక్రమాలపై ఉన్నతాధికారులు ఉన్నత స్థాయి విచారణ జరిపి, అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు దక్కేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికా రులు స్పందించి, ఇళ్ల ఎంపిక బాధ్యతలను పూర్తిస్థాయిలో స్థానిక సర్పంచ్‌లకే అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ అధికారులు స్పందించకపోతే జిల్లాలోని సర్పంచ్‌లందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి లక్ష్యం

**- ప్రజావాణిలో 55 దరఖాస్తుల స్వీకరణ**

**- సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి డీఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్**



**మెదక్,ఆగస్టు,24,:** ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన లక్ష్యమని డీఆర్ఓ, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్ అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భ ంగా అర్జీదారుల సమస్యలను పూర్తిస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ప్రతి వినతిపై ఎలాంటి నిర్లక్ష్యం లేకుం డా స్పందించి, నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బం దులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 55 దరఖాస్తులను డీఆర్ఓ, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్ స్వీకరించారు.

# డబ్బుల గొడవ.. పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**- నర్సింగరావుపల్లి తండాలో విషాదం**



పాపన్నపేట,ఆగస్టు,24, మండల పరిధిలోని నర్సింగరావుపల్లి తండాలో పురుగుల మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన విషాద సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. నర్సింగరావుపల్లి తండాకు చెందిన కేతావత్ తౌర్యా (32) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ఖర్చుల కోసం డబ్బులు ఇవ్వాలని తరచూ తల్లి, భార్యతో గొడవ పడుతుండేవాడని పోలీసులు తెలిపారు. ఇదే క్రమంలో ఈ నెల 22వ తేదీ రాత్రి డబ్బుల విషయంలో తల్లి, భార్యతో మరోసారి గొడవ పడ్డాడు. మరుసటి రోజు ఉదయం తల్లి హేమ్లీ తన కూతురు ఇంటికి వెళ్లగా, భార్య సునీత కూలీ పనులకు వెళ్లింది.ఈ క్రమంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన తౌర్యా, పాపన్నపేట గ్రామ శివారులోని చెరువు కట్టపై గుర్తుతెలియని పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు అతడిని చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.అయితే చికిత్స పొందుతూ ఆదివారం తౌర్యా మృతి చెందాడు. మృతుడి తల్లి హేమ్లీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు..

**- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..**

**- అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జ్ నర్సింలు**




పరిగి, ఆగస్టు 25 ( తెలంగాణ డైలి న్యూస్ ) :

సైబర్ మోసాల పట్ల కార్మికులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కలిగించిన పరిగి షీ టీం ఇంచార్జ్ నర్సింలు, బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు,పరిగి పట్టణంలోని బ్రిలియంట్ స్కూల్లో విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాలపై షీ టీం కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షీ టిం అధికారులు మాట్లాడుతూ.. విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందుబాటు లోకి తీసుకువచ్చింది. ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని అందిస్తున్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధపడుతున్నామని విద్యార్థినులు, యువతులు, మహిళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగుతాయి. నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకుంటారన్నారు. ప్రాంతం,టైమ్? ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసుకుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.

**- బాల్య వివాహాలు నేరం**

చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలికలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు గురవుతారు. బాల్య వివాహాలతో చదువు ఆగిపోవడం, వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది. లేత వయస్సులో ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

**- మత్తు పదార్థాలు హానికరం**

మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేస్తుంది. జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణికవేశంలో చేసిన పొరపాట్లకు జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ–అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్రయాలను చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం, సభ్యులు సావిత్రి, శోభా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# గాజులపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ: సర్పంచ్ పంజా స్వామి.



దౌల్తాబాద్ ఆగష్టు 24

దౌల్తాబాద్ మండలంలోని గాజులపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పంజా స్వామి ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వామి మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందనున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నర్సింలు,జీపీ ఓ రమేష్, రేషన్ డీలర్ శ్రీకాంత్, వార్డు సభ్యులు డి. సత్యం, ఎం. స్వామి, బి. బ్రహ్మానందరెడ్డి, ఎం. కనకయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్‌లో ఎంజేపీ దౌల్తాబాద్ ప్రభంజనం.

**- 9 పతకాలు కైవసం.. సౌత్‌జోన్ రాష్ట్రస్థాయి పోటీలకు నలుగురు ఎంపిక.**




దౌల్తాబాద్ ఆగష్టు 240 సిద్దిపేట జిల్లా స్థాయిలో ఇటీవల నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో ఎంజేపీ దౌల్తాబాద్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ప్రతిభ కనబరిచి ఏకంగా తొమ్మిది పతకాలను కైవసం చేసుకుని కళాశాలకు ఘనకీర్తి తీసుకొచ్చారు. ఇందులో నాలుగు స్వర్ణ, మూడు రజత, రెండు కాంస్య పతకాలు ఉన్నాయి.ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కళాశాల విద్యార్థులు ప్రవీణ్, దేవిదాస్, విష్ణు, రాఘవేంద్రలు సౌత్‌జోన్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ మీట్‌కు ఎంపికయ్యారు. ఈ నెల 26, 27 తేదీల్లో హన్మకొండలో జరగనున్న పోటీల్లో వీరు పాల్గొననున్నా రు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి కళాశాల పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు శిక్షణ అందించిన ఫిజికల్ డైరెక్టర్ సాయికృష్ణ, పీఈటీలు బస్వరాజ్, డాంబులను కూడా ఆమె అభినందించారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదిక.

**- ప్రజావాణికి రెండు దరఖాస్తులు.**

**- భూ సమస్య, పెన్షన్ మంజూరుపై వినతులు.**

దౌల్తాబాద్ ఆగష్టు 24

దౌల్తాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి రెండు దరఖాస్తులు వచ్చినట్లు మండల ప్రజా పరిషత్ అధికారి అబ్జాలోద్దీన్ తెలిపారు. ఒక దరఖాస్తు భూ సమస్య పరిష్కారం కోసం, మరో దరఖాస్తు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ అందినట్లు పేర్కొన్నారు.ప్రజల నుంచి వచ్చిన సమస్యలను పరిశీలించి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు, పీఆర్ఏఈ రాంకుమార్, ఎంపీవో గఫూర్ కాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ దోమ మండల అధ్యక్షుడిగా దోర్నాల వెంకటేష్ మాదిగ,

**- ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడిగా తమ్ముని నవీన్ మాదిగ నియామకం**



?దోమ, ఆగస్టు 25 ( తెలంగాణ డైలి న్యూస్ ) :

వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ దోమ మండల ఇంచార్జి వెంకట్ మాదిగ ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా ఇంచార్జి (రాష్ట్ర కార్యదర్శి) గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, జిల్లా మాజీ అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, ఎంఎస్పి జిల్లా మాజీ అధ్యక్షుడు పి. ఆనంద్ మాదిగ, పరిగి ఇంచార్జి గుట్టకింది రవి మాదిగ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ దోమ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం వివరాలు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు: దోర్నాల వెంకటేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ (మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్) మండల అధ్యక్షుడు తమ్ముని నవీన్ మాదిగ, ?అధికార ప్రతినిధి గార్లపల్లి నర్సింలు మాదిగ, ప్రధాన కార్యదర్శులు గార్లపల్లి మల్లన్న మాదిగ, ఉపాధ్యక్షులు లింగంపల్లి దస్తప్ప మాదిగ, జి. శ్రీనివాస్ మాదిగ, పండు మాదిగ

**కోశాధికారి: గణేష్ మాదిగ, కార్యదర్శులు పరంగల్ శ్రీనివాస్ మాదిగ,**

**మాదిగ జాతి హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ**

సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణ ఫలాలు సమాజంలో ప్రతిఒక్కరికీ అందాలి. మాదిగ జాతిని అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, గత 32 సంవత్సరాలుగా అహర్నిశలు శ్రమిస్తున్నారు. అసమానతలు లేని, వివక్ష రహిత సమాజాన్ని నిర్మించడమే ఎమ్మార్పీఎస్ ప్రధాన లక్ష్యం. మాదిగ జాతి హక్కులు, ఆత్మగౌరవం కోసం సాగుతున్న ఈ పోరాటంలో దోమ మండలం నుంచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలి. వచ్చే సెప్టెంబర్ 9న వరంగల్ వేదికగా జరిగే ఎమ్మా ర్పీఎస్ జాతీయ మహాసభను దోమ మండల ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కార్యవర్గానికి నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

**- ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తాం దోర్నాల వెంకటేష్**

తనపై నమ్మకంతో ఎమ్మార్పీఎస్ దోమ మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన నాయకులకు దోర్నాల వెంకటేష్ మాదిగ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మండల వ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాల ప్రజలకు, మాదిగ హక్కుల సాధనకు అండగా ఉంటాను. గ్రామస్థాయిలో కమిటీలను బలోపేతం చేస్తూ, మందకృష్ణ మాదిగ గారి ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేస్తాను. సెప్టెంబర్ 9న జరిగే చలో వరంగల్ జాతీయ మహాసభకు దోమ మండలం నుండి భారీ ఎత్తున శ్రేణులను తరలించి సభను జయప్రదం చేస్తాం" అని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా కో–ఇంచార్జి శివాజీ మాదిగ, పరిగి ఇంచార్జి రవి మాదిగ, సీనియర్ నాయకులు సుభాష్ మాదిగ, వెంకట్ రాములు, మాజీ మండల అధ్యక్షుడు బంద్యయ్యా మాదిగ, యాలాల్ మండల ఇంచార్జి సూర్య ప్రకాష్ మాదిగ, పరిగి అధ్యక్షుడు ప్రసాద్ మాదిగ, దాస్తయ్య, రమేష్, ఎంఎస్ఎఫ్ నాయకులు అనిల్ మాదిగ, రాములు, జి. శ్రీనివాస్ వివిధ గ్రామాల కమిటీ అధ్యక్షులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వినతి... అరగంటలోనే పరిష్కారం...!

**- నిరుపేద కుటుంబానికి జిల్లా కలెక్టర్ చొరవతో తక్షణ ఊరట...!!**

**- ఆరోగ్య శ్రీ కార్డులో చిన్నారి పేరు నమోదు.. కలెక్టర్ వేగవంతమైన చర్యలు...!!!**

**- సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి భరోసా...!!!!**

జనగామ, ఆగస్టు 24 (ప్రజా అక్షరం ప్రతినిధి)

: ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న... ప్రజావాణి కార్యక్రమం మరోసారి నిరుపేద కుటుంబానికి భరోసాగా నిలిచింది. జిల్లా కేంద్రంలోని బాణాపురం కాలనీకి చెందిన... మహమ్మద్ రఫత్ తన ఒక సంవత్సరం వయసు గల కుమార్తె మహమ్మద్ అల్ఫియనూర్ ఆరోగ్య శ్రీ కార్డులో పేరు నమోదు కాకపోవడంతో చికిత్సకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని సోమవారం, ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ దృష్టికి తీసుకువచ్చారు.రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న... మహమ్మద్ రఫత్ కుటుంబం ఆర్థికంగా ఎంతో నిరుపేద కుటుంబానికి చెందింది. చిన్నారి అల్ఫియనూర్ కంటి



సమస్యతో బాధపడుతుండగా, హైదరాబాద్‌లో శస్త్రచికిత్స చేయించాల్సి ఉందని వైద్యులు తెలిపారు. ఆపరేషన్‌కు రూ. 60 వేల నుంచి రూ. 70 వేల వరకు ఖర్చు అవుతుందని చెప్పడంతో కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది. అయితే ఆరోగ్యశ్రీ కార్డులో చిన్నారి పేరు నమోదు లేకపోవడంతో ఉచిత వైద్య సేవలు పొందలేకపోయారు.ఈ సమస్య పరిష్కారం కోసం ముందుగా మీ సేవ కేంద్రాన్ని ఆశ్రయి ంచినా ఫలితం లేకపోయిందని, అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లగా హైదరాబాద్ ఆసుపత్రి నుంచి శస్త్రచికిత్సకు సంబంధించిన లేఖ తీసుకురావాలని సూచించారని మహమ్మద్ రఫత్ తెలిపారు. దీంతో చివరి ఆశగా ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌ను కలిసి తన బాధను వినిపించారు.వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించి, అరగంట వ్యవధిలోనే చిన్నారి పేరు ఆరోగ్యశ్రీ కార్డులో నమోదు అయ్యేలా చర్యలు తీసుకున్నారు. దీంతో చిన్నారికి ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందే మార్గం సుగమమైంది.ఈ సందర్భంగా మహమ్మద్ రఫత్ మాట్లాడుతూ.. తమలాంటి నిరుపేద కుటుంబ సమస్యను వెంటనే పరిష్కరించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజావాణి ద్వారా సామాన్య ప్రజల సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తోందని, ప్రభుత్వంపై తమకు మరింత నమ్మకం పెరిగిందన్నారు.ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు అందుబాటులో ఉండే సమర్థవంతమైన వేదికగా నిలుస్తూ, అత్యవసర సమస్యల పరిష్కారంలో జిల్లా యంత్రాంగం వేగవంతమైన సేవలను అందిస్తోందనేందుకు ఈ ఘటన నిదర్శనంగా నిలిచింది.

# మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై నివేదిక సిద్ధం చేసిన క్రమశిక్షణ కమిటీ

హైదరాబాద్, ఆగస్టు 24 : తెలంగాణ మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై క్రమశిక్షణ కమిటీ నివేదిక సిద్ధం చేసింది. ఈ నివేదికను తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఈకమిటీ ఇవ్వనుంది. ఈ క్రమంలోనే కొండా సురేఖపై చర్యలకు రంగం సిద్ధమైనట్లు సమాచారం.కొండా సురేఖతో పాటు మరో ఇద్దరి వ్యవహారంపై కఠిన నిర్ణయం తీసుకునేలా క్రమశిక్షణ కమిటీ సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. (సోమవారం) సాయంత్రం ఈ నివేదికను ఏఐసీసీకి మహేశ్ గౌడ్ పంపనున్నారు. కొండా సురేఖ వివరణకు క్రమశిక్షణ కమిటీ సంతృప్తి వ్యక్తం చేయలేదని సమాచారం.ఆమెపై చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణ కమిటీ సిఫారసు చేసింది. సీఎం



రేవంత్‌రెడ్డిపై సురేఖ కూతురు సుస్మిత ఆరోపణలు చేస్తే సహజ న్యాయ సూత్రం ప్రకారం సురేఖ ఖండించాల్సిందని ఈ కమిటీ అభిప్రాయపడింది. సీఎం, ప్రభుత్వం, పార్టీపై ఎవరు తప్పుడు మాటలు మాట్లాడినా చర్యలు ఉండాల్సిందేనన్న కమిటీ స్పష్టం చేసింది. గతంలో కొండా సురేఖను కాపాడానని, ఇక తానేమీ చేయలేనని మహేశ్ గౌడ్ స్పష్టం చేసిన విషయం తెలిసిందేసీఎం రేవంత్‌రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా పరిణామాలపై ఇరువురు నేతలు చర్చిస్తున్నారు. ఇటీవల భట్టితో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి భేటీ అయ్యారు. కొండా సురేఖ అంశంపై సీఎంరేవంత్,భట్టిచర్చించనున్నట్లు సమాచారం.

## ఏపీ లిక్కర్ స్కాం.. కారుమూరికి వైద్య పరీక్షలు పూర్తి



హైదరాబాద్, ఆగస్టు 24 : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో జరిగిన మద్యం రవాణా కాంట్రాక్టుల్లో అక్రమాలకు సంబంధించి వైసీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. కొండాపూర్‌లోని ఆయన నివాసంలో (ఆదివారం) ఈడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో కారుమూరికి హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో (సోమవారం) వైద్య పరీక్షలు పూర్తి చేశారు. అనంతరం కారుమూరిని నాంపల్లి కోర్టులో హాజరుపరచనున్నారు. ఇదే కేసులో ఇప్పటికే కారుమూరి కుమారుడు సునీల్‌ను అరెస్ట్ చేశారు.నా అకౌంట్‌లో ఎలాంటి డబ్బులు జమ అవ్వలేదు: కారుమూరిగాంధీ ఆసుపత్రి వద్ద మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. తన అకౌంట్‌లో ఎలాంటి డబ్బులు జమ అవ్వలేదని తెలిపారు. ఈ కేసులో తన కొడుకును అరెస్టు చేశారని, ఇప్పుడు తనను అరెస్టు చేశారని వెల్లడించారు. తన కుటుంబాన్ని మొత్తం అరెస్ట్ చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. తనకు ఏ కన్‌స్ట్రక్షన్ కంపెనీ తెలియదని చెప్పుకొచ్చారు.తనకు ఏ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నుంచి ఎలాంటి డబ్బులు చేరలేదని ఆయన అన్నారు. సుదర్శన్ కన్‌స్ట్రక్షన్ నుంచి తనకు డబ్బులు చేరాయన్నమాట అవాస్త వమని చెప్పారు. సుదర్శన్ కన్‌స్ట్రక్షన్‌లో జరిగే వ్యవహారాలు తనకెలా తెలుస్తాయని ప్రశ్నించారు. ఈ కేసులో నిజా నిజాలన్నీ కోర్టులో తేలుతాయని కారుమూరి వెంకట నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## బుల్లెట్ ట్రైన్ కోదాడ నుండి వెళ్లాల్సిందే




కోదాడ, ఆగస్టు 24 : కోదాడ మీదుగా హైదరాబాద్.. అమరావతి.. చెన్నై ప్రతిపాదిత హై స్పీడ్ బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ కొనసాగాలి, తొలుత ప్రతిపాదన ప్రకారమే కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకోవాలని.. ఎట్టి పరిస్థితిలోనూ చౌటుప్పల్– సూర్యాపేట– కోదాడ మీదుగా బుల్లెట్ ట్రైన్ వెళ్లాల్సిందేనని అఖిలపక్ష నేతలు స్పష్టం చేశారు. సోమవారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సామూహిక సన్నాహక సమావేశంలో ఈ మేరకు వారు తమ నిర్ణయం వెలువరించారు. సమావేశం ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భావితరాల ప్రయోజనాల కోసం హైదరాబాద్ నుండి సూర్యాపేట కోదాడ మీదుగా రైల్వే లైన్ అవసరమన్నారు. 65వ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీతో ప్రమాదాలు సంభవించి వందల మంది ప్రాణాలు కోల్పోయారని, ట్రైన్ సౌకర్యంతో ఈ ఇబ్బంది తొలగుతుందని, దీంతోపాటు పారిశ్రామికంగా వ్యాపార, వర్తక, వాణిజ్య, వైద్య రంగాలు అభివృద్ధి చెందేందుకు రైల్వే లైన్ ఉపకరిస్తుందన్నారు. దినదినం అభివృద్ధి చెందుతున్న కోదాడ నుండి రైలు రాకపోకలు అవసరమన్నారు. ఇక్కడి ప్రజల ఉన్నత భవిష్యత్ కోసం రైల్వే శాఖ, రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఇది కోదాడ ప్రాంత ప్రజల అభిప్రాయం తెలిపారు.బుల్లెట్ ట్రైన్ సాధన కోసం కలిసి వస్తున్న రాజకీయ పార్టీలను, నాయకులకు, వ్యాపార, ఉద్యోగ, స్వచ్ఛంద సంస్థల బాధ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని, సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, బిజెపి, ఎమ్మార్పీఎస్ నాయకులు ములకలపల్లి రాములు, బెజవాడ వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాస్, వెంపటి వెంకటేశ్వరరావు, చింతలపాటి శ్రీనివాసరావు, కనగాల నారాయణ, ఎమ్మార్పీఎస్ నాయకుడు ఏపూరి రాజు మాట్లాడుతూ.. ట్రైన్ సాధనకు దశల వారి ఉద్యమాలు నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామన్నారు. రాబోయే తరాలకు ఉపాధి పరిశ్రమలు, వ్యాపార రంగాల అభివృద్ధికి రైలు సౌకర్యం అవసరమన్నారు. ఐక్య ఉద్యమాలతోనే సాధ్యమని సమిష్టిగా కలిసి వస్తామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు సత్య బాబు, పిల్లుట్ల శ్రీనివాస్, కరీముల్లా, బాబా, ముత్యాలు, హుస్సేన్, రామ నరసయ్య, కోటయ్య, నరసింహారావు, ఉద్యోగ, ఉపాధ్యాయ, స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘాల బాధ్యులు, పట్టణ పౌరులు పాల్గొన్నారు.

# ఆధారాలు చెరిపేయలేరు - కోర్టులను ఏమార్చలేరు! : తెలంగాణలో 'ఈ సాక్ష్య' అమలుకు సన్నాహాలు

హైదరాబాద్, ఆగస్టు 24 :సాధారణంగా ఏదైనా నేరం జరిగినప్పుడు దర్యాప్తులో భాగంగా అధికారి నేరం జరిగిన స్థలానికి వెళ్లి వివరాలు సేకరిస్తారు. ప్రాథమిక సాక్ష్యాధారాలతో పాటు నేరస్థలంలోని తీరుతెన్నులను సాక్షుల సమక్షంలోనే నమోదు చేస్తారు. ప్రాథమిక దర్యాప్తు సమాచారంతో ఎఫ్ఐఆర్‌ను పూర్తి చేస్తారు. సంబంధిత పత్రాలను కోర్టులో సమర్పిస్తారు. ఈ–సాక్ష్య ప్రక్రియలో : ఏదైనా నేరం జరిగినప్పుడు పోలీస్ అధికారి నేరం జరిగిన స్థలానికి వెళతారు. సాక్ష్యాధారాలతో పాటు నేరస్థలం తీరుతెన్నులను వీడియో తీస్తారు. అక్కడి నుంచే నేరుగా కోర్టుకు చేరేలా వీడియోను అప్‌లోడ్ చేస్తారు. ఆధునిక టెక్నాలజీ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ నేర దర్యాప్తు ప్రక్రియను సులభతరం చేసేందుకు ఉద్దేశించిన ఈ–సాక్ష్య విధానం త్వరలో తెలంగాణలో అమలు కానుంది. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) అమల్లో భాగంగా నేర స్థల పరిశోధనతో పాటు సాక్ష్యాధారాలను భద్రపరిచేందుకు కేంద్ర హోంశాఖ ఈ డిజిటల్ వ్యవస్థను తయారు చేసింది. ఈ వ్యవస్థ ద్వారా దర్యాప్తు అధికారులు నేర స్థలంలో ఫొటోలు, వీడియోలు తీయడంతో పాటు సాక్షుల వాంగ్మూలాలను రియల్–టైంలో డిజిటల్‌గా రికార్డు చేసి సురక్షితంగా భద్రపరిచేందుకు



అవకాశం ఏర్పడనుంది. రాష్ట్రంలో ఎంపిక చేసిన కొన్ని పోలీస్? స్టేషన్లలో ఇప్పటికే ఈ విధానాన్ని అమలు చేస్తుండగా, త్వరలో రాష్ట్రవ్యాప్తంగా తీసుకు రావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా దర్యాప్తు అధికారులకు 'ఈ–సాక్ష్య' యాప్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నారు.ఏమీ మార్చలేరు, ఏమార్చనూ లేరు : ఈ సరికొత్త విధానంలో నేరం జరిగిన ప్రాంతానికి వెళ్లే దర్యాప్తు అధికారి అక్కణ్నుంచే సాక్ష్యాలు, పంచనామా, ఆధారాలు నిర్వహించే వారి వాంగ్మూలాలు, నేర స్థలి తీరుతెన్నులను వీడియో రూపంలో భద్ర పరిచి అక్కణ్నుంచే అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ వివరాలన్నీ కోర్టులో డిజిటల్ ఆధారాలుగా నిక్షిప్తం అవుతాయి. అదే సమయంలో సంప్రదాయ కాగితపు పత్రాలతో సమానమైన చట్టపరమైన చెల్లుబాటుతో కూడిన భారతీయ సాక్ష్య అభియాన్ (బీఎస్ఏ) చట్టం సెక్షన్ 61 ధృవపత్రం కూడా అప్పటికప్పుడే జారీ అవుతుంది. ఈ సాక్ష్యాధారాల ను కోర్టు పరిగణ నలోకి తీసుకోగలుగుతుంది. దీనికితోడు నేరం జరిగిన వెంటనే సేకరించే సాక్ష్యాధారాలు న్యాయస్థానంలో భద్రపరచడానికి వీలు కావడంతోపాటు భవిష్యత్తులో ఏమార్చడానికి వీల్లేకుండా తిరుగులేని సాక్ష్యాలుగానూ ఈ ఆధారాలు నిలుస్తాయి. నేర స్థలంలో జరిగే తనిఖీలను లైవ్‌లో రికార్డు చేయడం, రికార్డు చేసిన సమాచారానికి టైమ్‌స్టాంప్(సమయం) కేటాయించడంతోపాటు సురక్షితంగా ఉంచడం సాక్షుల వాంగ్మూలాలను డిజిటల్ రూపంలో రియల్‌టైంలో నమోదు చేయడం లాంటివి ఇందులో పకడ్బందీగా భాగమైపోతాయి.ఐసీజేఎస్‌తో కీలక వ్యవస్థల అనుసంధానం : ఆధునిక టెక్నాలజీ పరిజ్ఞానంతో నేర న్యాయ వ్యవస్థ పనితీరును సులభతరం చేసేందుకు కొంతకాలం క్రితమే ఇంటర్ ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్(ఐసీజేఎస్)ను అందుబాటులోకి తెచ్చారు. ఇందులో భాగంగానే నేర న్యాయవ్యవస్థలోని ప్రధాన డిపార్ట్?మెంట్?లను అనుసంధానించే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే 5 ప్రధాన విభాగాల్లో ఒక విభాగం నమోదు చేసిన సమాచారాన్ని మళ్లీ వేరే చోట నమోదు చేయాల్సిన అవసరమే ఉండదు. ఒకసారి డేటాను నమోదు చేస్తే చాలు అన్ని విభాగాలు చూడగలిగే వీలు కలగనుంది.న్యాయ వ్యవస్థలోనూ పారదర్శకత, కెపాసిటీ మరింతగా పెరగనుంది. ఉదాహరణకు పోలీసులు నేర స్థలిలో సేకరించిన ఆధారాలను ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ(ఎఫ్ఎస్ఎల్)లో అనాలసిస్? వస్తే ఆ సమాచారం ఆన్‌లైన్‌లోనే ఇ–ఫోరెన్సిక్‌కు చేరిపోయి విశ్లేషణ వేగంగా పూర్తవుతుంది. అలాగే నిందితుల రిమాండ్ సమాచారం వేగంగా జైళ్లకు చేరుతుంది. ఇలా దాదాపు అన్ని దశల్లోని ప్రక్రియలన్నీ ఆన్‌లైన్‌లోనే పూర్తయిపోవడం ద్వారా ఖర్చుతో పాటు సమయం కూడా ఆదా కావడంతోపాటు తదుపరి దశల్లో ఆధారాలను చెరిపేసే, మార్చే అవకాశం ఉండదని పోలీస్ ఉన్నతాధికారులు చెబుతున్నారు.

# నీటి పంపిణీపై నిర్ణయం తీసుకోకుండానే వాయిదా పడ్డ కేఆర్ఎంబీ సమావేశం

హైదరాబాద్: జలసౌధలో కృష్ణానదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ భేటీ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే వాయిదా పడింది. కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీశ్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. భేటీకి తెలంగాణ ఈఎన్సీ రమేశ్ బాబు, ఏపీ ఈఎన్సీ నరసింహమూర్తి హాజరయ్యారు.నాగార్జునసా గర్, శ్రీశైలం జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటి పంపిణీపై ఈ భేటీలో చర్చలు జరిపారు. రాయలసీమ, పల్నాడు ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకుగానూ నీటి విడుదలపై చర్చించేందుకు త్రిసభ్య కమిటీని సమావేశ పర్చారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా బోర్డుకు ముందే లేఖ రాసింది.తొలుత ఈ నెల 13న సమావేశం అయ్యేందుకు తేదీని ఖరారు చేశారు. తర్వాత 17కు వాయిదా పడింది. ఆ సమయంలో ఏపీ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మరోసారి వాయిదా పడింది. దీంతో నేడు ఈ భేటీని నిర్వహించారు. శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో నీటి నిల్వలు, రెండు రాష్ట్రాల




అవసరాలపై చర్చించారు. అయితే ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా సెప్టెంబర్ 4కు మరోసారి భేటీ కావాలని నిర్ణయించారు.50:50 నిష్పత్తిలో వాడుకోవాలి : సాగర్, శ్రీశైలం నీటి వాటాలపై చర్చించామని తెలంగాణ ఈఎన్సీ రఘువర్ధన్ తెలిపారు. ఎల్‌నినో దృష్ట్యా తాగునీటికే వాడుకోవాలని త్రిసభ్య కమిటీ నిర్ణయం తీసుకుందని అన్నారు. తాగునీటికి 50:50 నిష్పత్తిలో వాడుకోవాలని చెప్పామని, పోతిరెడ్డిపాడు నుంచి ఎక్కువ నీరు వాడుకుంటున్నారని ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు." నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులలో నీటి వాటాలపై చర్చ జరిగింది. ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా త్రాగునీటి కోసం మాత్రమే నీటిని వాడుకోవాలని త్రిసభ్య కమిటీలో నిర్ణయించారు. తాగునీటి కోసం 50:50 నిష్పత్తిలో వాడుకోవాలని చెప్పాం. ఏపీ పోతిరెడ్డి పాటు నుంచి ఎక్కువ నీరు వాడుకొందని ఫిర్యాదు చేశాం. సెప్టెంబర్ 4వ తేదీన తాగునీటి అవసరాలపై మాత్రమే చర్చ ఉంటుంది. భవిష్యత్‌లో ప్రవాహాలు వస్తే తదుపరి ఆలోచిస్తాం" – రఘువర్ధన్, తెలంగాణ ఈఎన్సీసెప్టెంబర్ నాలుగో తేదీన చర్చిస్తాం : ఎల్ నినో పరిస్థితుల్లో తాగునీటి కోసమే ఉపయోగించుకోవాలని సూత్రప్రాయ నిర్ణయం జరిగిందని ఏపీ ఇంజనీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి తెలిపారు. రెండు రాష్ట్రాల వాటా అంశం చర్చకు రాలేదని, సెప్టెంబర్ నాలుగో తేదీన మళ్లీ సమావేశమై చర్చిస్తామని పేర్కొన్నారు.

## ఈగల్ శాఖలో ఇంటి దొంగల బాగోతం.. డ్రగ్స్ పెడ్లర్లతో కలిసి

హైదరాబాద్, ఆగస్టు 24:




డ్రగ్స్ నిర్మూలన కోసం పనిచేసే ఈగల్ శాఖలోనే ఇద్దరు కానిస్టేబుల్స్ డ్రగ్స్ దందాకు పాల్పడటం తీవ్ర కలకలం రేపుతోంది. ఈగల్ ఇంటి దొంగలైన కానిస్టేబుల్ నరహరి, స్వామిలపై అధికారులు చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. దాదాపు రూ.50 లక్షలు విలువైన ఎక్టసీ పిల్స్‌ను స్వాధీనం చేసుకున్న కానిస్టేబుల్స్.. దీనికి సంబంధించిన సమాచారాన్ని అధికారులకు ఇవ్వనట్లు తెలుస్తోంది. 50 లక్షల విలువైన ఒక కిలో ఎక్టసీ మాత్రలను అక్రమంగా విక్రయించేందుకు వీరిద్దరూ ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందుకోసం ఏకంగా డ్రగ్ పెడ్లర్లను సంప్రదించినట్లు సమాచారం.ఒక డ్రగ్ పెడ్లర్‌ను పట్టుకునేందుకు హెచ్‌న్యూ అధికారులు చేపట్టిన ఆపరేషన్‌లో.. కానిస్టేబుళ్లు నరహరి, స్వామిల బాగోతం బట్టబయలైంది. గతంలో వీరిద్దరూ పలు విజయవంతమైన యాంటీ డ్రగ్స్ ఆపరేషన్స్ చేసి అవార్డులు కూడా అందుకున్నారు. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న ఈగల్ టీం.. ఇద్దరు కానిస్టేబుళ్లను విధుల నుంచి దూరం పెట్టినట్లు తెలుస్తోంది. నరహరి, స్వామిలపై అంతర్గతంగా విచారణ చేపట్టినట్లు సమాచారం. డ్రగ్స్ పెడ్లర్లతో వీరికి ఉన్న సంబంధాలు, ఎక్టసీ మాత్రలు ఎక్కడి నుంచి వచ్చాయి, ఈగల్ శాఖలో మరెవరైనా ఇందులో భాగస్వాములై ఉన్నారా అనే కోణంలో ఈగల్ అధికారులు విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది.

## సారంపల్లి మల్లారెడ్డి మరణంపట్ల బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ సంతాపం



హైదరాబాద్: అఖిలభారత రైతు సంఘం నేత, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి మరణంపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. సారంపల్లి.. రైతాంగ సమస్యలపై, వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం, తన జీవితకాలం పోరాటం చేసిన నిబద్ధత కలిగిన రైతు ఉద్యమ నాయకుడని కేసీఆర్ కొనియాడారు. సారంపల్లి మరణం భారత రైతాంగ ఉద్యమానికి తీరని లోటని కేసీఆర్ అన్నారు. మల్లారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు. వారి కుటుంబసభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# 75 గజాల్లోపు ఇళ్లు 7 మీటర్లకు మించితే కూల్చివేత తప్పదు

హైదరాబాద్: మై క్యూర్ యాప్, ప్రజావాణిలో చాలా ఫిర్యా దులు వచ్చాయని సీఎంసీ కమిషనర్ సృజన తెలిపారు. సాయంత్రం వరకు అక్రమ నిర్మాణా లను గుర్తించాలని అధికారులను ఆదేశించినట్లు వివరించారు. 75 గజాల్లోపు ఇళ్లు 7 మీటర్లకు మించి ఉండకూడదన్నారు. సాధారణంగా 75 గజాల్లోపు ఇళ్లకు అనుమతి అక్కర్లేదని స్పష్టం చేశారు. 75 గజాల్లోపు ఇళ్లు 7 మీటర్లకు మించితే తొలగిస్తామని హెచ్చరించారు.నోటీసు లు ఇవ్వనక్కర్లేదు : 75 గజాలు దాటిన ఇళ్లకు కచ్చితంగా అనుమతి తీసుకోవాలని, ఈ 2 విభాగాల్లో నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణం లోని ఇళ్లు తొలగించాలని నిర్ణయించినట్లు సృజన స్పష్టం చేశారు. నోటీసుల ప్రక్రియ చాలా ఆలస్యమవుతుందని, నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణం



లోని ఇళ్లు తొలగిసా_మని హెచ్చరించారు. సాయంత్రం వరకు నిబం ధనలు ఉల్లంఘించిన ఇళ్ల జాబితా రూపొం దిస్తామని, ఇంట్లో నివాసం ఉన్న వారికి మాత్రమే నోటీసులు ఇవ్వాలని, నిర్మాణంలో ఉన్న అక్రమ ఇళ్లకు నోటీసులు ఇవ్వనక్కర్లేదని పేర్కొన్నారు. పార్కులో నిర్మించిన ఇల్లు ఖాళీ చేయాలని మధ్యాహ్నం 2 వరకు గడువు ఇచ్చామని తెలిపారు.అనుమతులిస్తే అధికారు లు బాధ్యులవుతారు : అంజయ్యనగర్ పరిసరాల్లో ఇప్పటికే అక్రమ నిర్మాణాల తొలగించామని, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుం టామని సీఎంసీ కమిషనర్ స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణానికి అనుమతులిస్తే అధికారులు బాధ్యులవుతారని హెచ్చరించారు. చాలా వరకు అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతా యని, అక్రమ నిర్మాణాలు పర్యవేక్షించాల్సిన అధికారులపైనా చర్యలు ఉంటాయాని తెలిపా రు. పూర్తిగా అనుమతులు లేని ముందుగా నిర్మాణాలపై దృష్టిపెట్టామని అన్నారు.అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ విభాగానికి పూర్తి అధికారాలు : అక్రమ నిర్మాణాల పర్యవేక్షణకు టాస్క్‌ఫోర్స్ కోసం ప్రభుత్వానికి నివేదిస్తామని, హైడ్రా వంటి విభాగాలను అనుమతించాలని తెలిపారు. ఫిర్యాదులకు అనుగుణంగా పర్యవేక్షణకు సిబ్బంది ఉండాలని, పట్టణ ప్రణాళిక విభాగం బలోపేతంపై ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ సిబ్బంది హైడ్రాకు చెప్పామనడం తప్పేనని అన్నారు. హైడ్రాకు చెప్పామంటూ సిబ్బంది తప్పించుకోవడమే అవుతుందని, అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ విభాగానికి పూర్తి అధికారాలు ఉంటాయని పేర్కొన్నారు.

## అమరావతి ఛాంపియన్‌షిప్ 2026.. తిరుపతిలో పోటీలను ప్రారంభించిన మంత్రులు

**తిరుపతి, ఆగస్టు 24:** తిరుపతిలో అమరావతి ఛాంపియన్‌షిప్ 2026 రాష్ట్రస్థాయి క్రీడా పో టీలు ప్రారంభమయ్యాయి.సోమవారం) ఉద యం ఎస్వీ యూనివర్సిటీ తారకరామా గ్రౌం డ్స్‌లో హోం మంత్రి వంగలపూడి అనిత, మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్ పోటీలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడు తూ.. గొప్ప గొప్ప విజయాలు సాధించిన వారికి క్రమశిక్షణ కీలమైందన్నారు. క్రమశిక్షణ ఉంటేనే జీవితంలో రానిస్తారని తెలి పారు. ఇప్పుడు క్రీడాకారులుగా ఉన్న వారిలో ఐఏఎస్, ఐపీఎస్‌లు అయ్యేవారు ఉంటారని చెప్పారు. క్రీడాకారులకు మూడు శాతం రిజర్వేషన్ ఇచ్చి, ఉద్యోగాలు ఇచ్చింది చంద్రబాబు ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. మట్టిలో మాణిక్యాలను తీసుకురావటానికి కృషి చేస్తున్న తల్లిదండ్రులు,



ఉపాధ్యాయులకు హోం మంత్రి అనిత ధన్యవాదాలు తెలియజేశారు.కూటమి పాలనలో క్రీడలకు స్వర్ణయుగం: శాప్ ఛైర్మన్వైసీపీకి క్రీడాకారులంటే చిన్నచూపని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. క్రీడాకారులకు ఉద్యోగాలు ఇస్తే వద్దని అంటున్నారని మండిపడ్డారు. క్రీడాకారులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ పెడితే తప్పు పడుతున్నారని విమర్శించారు. వారు పాలనలో ఉన్నప్పుడు ఏనాడు ఎవరినీ ని దుయ్యబడ్డారు. కూటమి పాలనలో క్రీడలకు స్వర్ణయుగమని రవినాయుడు పేర్కొన్నారు.

## ఆసుపత్రిలో మంటలు- ముగ్గురు నవజాత శిశువులు మృతి

**అమరావతి:** ప్రభుత్వ ఆసుపత్రిలో మంటలు చెలరేగడంతో ఐసీయూలో ఉన్న ముగ్గురు నవజాత శిశువులు మృతిచెందారు. ఈ ఘటన మహారాష్ట్రలో సోమ వారం తెల్లవారుజామున జరిగింది. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే అగ్నిమా పక సిబ్బంది, పోలీసులు ఆసుపత్రికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అమరా వతి జిల్లాలోని మహిళా జనరల్ ఆసుపత్రిలో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. ఆసుపత్రిలోని మూడో అంతస్తులో తెల్లవారుజామున ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అక్కడే ఉన్న ఆసుపత్రి సిబ్బంది మంటలను ఆర్పడానికి తీవ్రంగా ప్రయత్నించారు. అయినప్పటికీ క్షణాల్లోనే మంటలు తీవ్ర రూపం దాల్చాయి.వెంటనే నర్సులు, ఇతర ఆస్పత్రి సిబ్బంది కలిసి నవజాత శిశువుల సంరక్షణ విభాగం(ఎన్ఐసీయూ) లోని 30



మంది పసికందులను బయటకు తీసుకొచ్చారు. అయితే అప్పటికే దట్టమైన పొగ అలముకోవడంతో మిగిలిన వారిని బయటకు తీసుకొచ్చేందుకు ఆలస్యమైంది. ఈ క్రమంలోనే ముగ్గురు నవజాత శిశువులు మృతిచెందారు. వెంటిలేటర్ పేలి మంటలు చెలరేగినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఘటన జరిగిన సమయంలో మొత్తం తొమ్మిది మంది శిశువులు అత్యవసర చికిత్సా విభాగంలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు, ఈ ఘటనకు సంబంధించి అమరావతి పోలీసు కమిషనర్ స్పందించా రు."సోమవారం తెల్లవారుజామున సుమారు 3 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. చీ×జఖలో మొత్తం మూడు విభాగాలు ఉన్నాయి. ఈ మూడు విభాగాల్లో ఒక్కొక్కదాని లో 13 మంది చొప్పున, మొత్తం 39 మంది నవజాత శిశువులకు చికిత్స అందించే సామ ర్థ్యం ఉంది. అందులో ఒక విభాగంలో వెంటిలే టర్‌కు మంటలు అంటుకున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత 36 మంది నవజాత శిశువులను రక్షించాం. ఇక్కడ నెలలు నిండకుండా పుట్టిన, అలాగే తక్కువ బరువున్న, తీవ్ర అనారోగ్యంతో ఉన్న నవజాత శిశువులకు చికిత్స జరుగుతోంది. దట్టమైన పొగవల్ల తీవ్ర అస్వస్థకు గురైన శిశువులను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్పించాం. మరికొంతమందిని డివిజనల్ రెఫరల్ సర్వీసెస్ ఆసుపత్రికి తరలించాం. అక్కడ నలుగురు పిల్లలకు చికిత్స జరుగుతోంది. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోంది. అగ్ని ప్రమాదానికి సంబంధిం చిన కారణాలను త్వరలోనే కనుక్కుంటాం."- రాకేశ్ ఓలా, అమరావతి పోలీస్ కమిషన ర్'బాధిత కుటుంబాలకు మంత్రి భరోసా'మ రోవైపు, ఈ ఘటనపై రాష్ట్ర మంత్రి చంద్రశేఖర్ బావన్?కులే స్పందించారు. మరణాల పట్ల తాను తీవ్రంగా కలత చెందానని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అవసరమైన సహాయాన్ని అందిస్తుందని హామీ ఇచ్చారు. అలాగే, ఈ ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. గాయపడిన వారికి అవసరమైన అన్ని రకాల వైద్య సహాయ సహకారాలు అందుతున్నాయని చెప్పారు. పరిస్థితిని అధికార యంత్రాంగంగా పర్యవేక్షిస్తోందని పేర్కొన్నారు.

## గంజాయి పట్టిస్తే రూ.5 వేల బహుమతి తాగేవారిని పట్టిస్తే రూ.1,500

ఆంధ్రప్రదేశ్‌లో గంజాయి విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టడానికి ఏపీ పోలీస్ ప్రత్యేక విభాగం 'ఈగల్' సరికొత్త ప్రజా భాగస్వామ్య వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా విజయవాడ నగర పోలీస్ విభాగం 'ఈగల్ ఛాలెంజ్' పేరిట ఒక వినూత్న నగదు బహుమతి కార్యక్రమాన్ని ప్రారంభించింది. గంజాయి రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఈగల్ టీమ్ తీసుకుంటున్న ముఖ్యమైన చర్యల వివరాల గురించి ఇప్పుడు ప్రత్యేకంగా తెలుసుకుందాం.కార్యక్రమాన్ని ప్రారంభించిన అజిత్‌సింగ్ : విజయవాడ నగరంలో గంజాయిని తీసుకువస్తూ లేదా విక్రయిస్తూ ఎవరైనా పట్టుబడితే రూ. 5,000, అలాగే గంజాయి సేవిస్తూ (ధూమపానం చేస్తూ) పట్టుబడితే రూ. 1,500 బహుమతి ఇస్తామని విజయవాడ నగర పోలీసులు ప్రకటించారు. విజయవాడలో గంజాయి విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు సీపీ ఎస్.వి. రాజశేఖర బాబు, 'ఈగల్' ఐజీ





ఎ.కె. రవికృష్ణ తెలిపారు. ఆదివారం విజయవాడలోని అజిత్‌సింగ్‌నగర్ సెయింట్ ఆన్స్ స్కూల్‌లో 'ఈగల్ ఛాలెంజ్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. గంజాయిని అరికట్టేందుకు పోలీసులు చేపట్టిన కార్యక్రమాలను వారు వివరించారు. నగదు బహుమతిని ప్రకటించిన ఈగల్ : ఇటీవల ఎన్టీఆర్ కమిషనరేట్ పరిధిలో గంజాయి కేసులకు సంబంధించి 1,287 మందిని పోలీసులు విచారించారు. వీరిలో 1,000 మందికి పైగా పరీక్షల్లో నెగటివ్ ఫలితం వచ్చింది. అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పరీక్షించిన 469 మందిలో 128 మందికి గంజాయి పాజిటివ్ అని తేలింది. గంజాయి సేవించిన 129వ వ్యక్తి గురించి సమాచారం ఇస్తే రూ. 1,500 నగదు బహుమతి ఇస్తామని అజిత్‌సింగ్‌నగర్ సీఐ చంద్రశేఖర్ ప్రకటించారు. గంజాయి రవాణా, విక్రయాలపై సమాచారం అందిస్తే రూ. 5,000 బహుమతి ఇస్తామని తెలిపారు.ఈగల్ కాల్ సెంటర్ ద్వారా సేవలు : 32 మందిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద చర్యలు 'ఈగల్ ఛాలెంజ్'లో భాగంగా, గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న 32 మందిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద చర్యలు తీసుకున్నట్లు సీపీ ఎస్.వి. రాజశేఖర బాబు తెలిపారు. దీనికి సంబంధించిన సమాచారాన్ని సేకరించేందుకే 'ఈగల్ ఛాలెంజ్' కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 40,000 విద్యాసంస్థల్లో 'డ్రగ్స్ నో బ్రో' పేరుతో 'ఈగల్ క్లబ్స్' ఏర్పాటు చేశామని, 849 హాట్‌స్పాట్‌లను గుర్తించామని ఈగల్ ఐజీ ఎ.కె. రవికృష్ణ తెలిపారు. 'ఈగల్ కాల్ సెంటర్' ఏర్పాటు చేసిన తర్వాత తల్లులు స్వయంగా ఫోన్ చేసి సమాచారం అందిస్తున్నారని ఆయన పేర్కొన్నా రు. ఏడాది కాలంగా ఈగల్ బృందం చేపట్టిన కార్యకలాపాలను 'ఈగల్' కార్యక్రమం వివరిస్తుంది.

## మంగళగిరి టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్.



**గుంటూరు, ఆగస్టు 24:** గుంటూరు జిల్లాలోని మంగళగిరి టీడీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ, పోలీస్, భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులే అధికంగా వచ్చాయని మంత్రి తెలిపారు. ముఖ్యంగా భూ సమస్యలు, రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న అంశాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పార్టీ గ్రీవెన్స్ ద్వారా ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని చెప్పారు. వచ్చిన ప్రతి అర్జీని నమోదు చేసి.. సమస్య పరిష్కారమయ్యే వరకూ ఫాలోఅప్ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పొంగూరు నారాయణ మాట్లాడుతూ..' ప్రజా సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారు. గ్రీవెన్స్‌లో వచ్చిన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత రెవెన్యూ మంత్రితో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చాం. టీడీపీ కార్యాలయం కేవలం పార్టీ కార్యక్రమాలకే పరిమితం కాకుండా ప్రజల సమస్యలు విని.. పరిష్కారం చూపించే వేదికగా పనిచేస్తోంది. ప్రజల సమస్యలను మంత్రులు.. ప్రజాప్రతినిధులు నేరుగా స్వీకరించి పరిష్కరించే విధంగా గ్రీవెన్స్ వ్యవస్థ కొనసాగుతోంది. మంత్రి నారా లోకేశ్ సైతం ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో ఏ మూలన సమస్య ఉన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమం' అని మంత్రి తెలిపారు.

## అర్హులకు త్వరలో కొత్త ఇళ్లు, పెన్షన్లు

**కర్నూలు, ఆగస్టు 24:** ఎల్‌నినో ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను ఆదుకునేం దుకు ఎల్ఎల్‌సీ, హెచ్ఎల్‌సీ కాలువలకు సాగునీరు అందించామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు వంద శాతం విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. రైజింగ్ స్టార్‌గా నారా లోకేశ్ నాయకత్వంలో డ్రోన్ హబ్‌తో పాటు పలు పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రజలకు తాగునీటిని





అందించి ఆదుకుంటామన్నారు.కర్నూలు జిల్లాకు రెండు విడతల్లో మొత్తం 10 గురుకుల పాఠశాలలు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. జిల్లాలో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుకు కూడా కృషి చేస్తామని చెప్పారు. వచ్చే ఏడాది ఆలూరుకు ఒక గురుకుల పాఠశాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం బీసీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. డీఎస్సీ ద్వారా మరోసారి ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు మంత్రి లోకేశ్ సిద్ధంగా ఉన్నారని చెప్పారు.పోలవరం, రాయలసీమ అంశాలపై మాట్లాడే హక్కు ప్రతిపక్షాలకు లేదని నిమ్మల విమర్శించారు. గత రెండేళ్లలో సాగునీటి ప్రాజెక్టులకు ఎంత ఖర్చు చేశారనే అంశంపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ చేశారు. అర్హులైన ప్రజలకు కొత్త ఇళ్లు, పెన్షన్లను త్వరలో అందిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించారు.

## తిరుపతిలో డ్రోన్ బ్యాటరీ తగిలి హోంమంత్రి అనితకు స్వల్పగాయం

**అమరావతి :**అమరావతి ఛాంపియన్‌షిప్‌లో హోం మంత్రి అనితకు గాయంప్రమాదవశాత్తు చేతిపై పడిన డ్రోన్ బ్యాటరీగాయపడినా ప్రసంగాన్ని కొనసాగించిన మంత్రిఘటనపై విచారణ జరుపుతున్న పోలీసులు తిరుపతిలో అమరావతి ఛాంపియన్‌షిప్ కార్యక్రమంలో అపశ్రుతి చోటు చేసుకుంది. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనితకు స్వల్ప గాయమైంది. ఓ డ్రోన్‌కు చెందిన బ్యాటరీ ప్రమాదవశాత్తు ఆమె చేతిపై పడటంతో ఈ ఘటన జరిగింది.వివరాల్లోకి వెళితే, అమరావతి ఛాంపియన్‌షిప్ 2026 కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు డ్రోన్లను వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో ఓ డ్రోన్‌కు సంబంధించిన బ్యాటరీ ఛార్జింగ్ తగ్గిపోయింది. దాంతో ఆ డ్రోన్ కిందికి పడిపోగా, దాంట్లోని బ్యాటరీ ఊడి, నేరుగా వేదికపై ఉన్న మంత్రి అనిత కుడిచేతిపై పడింది. ఈ అనూహ్య ఘటనతో



అక్కడున్న అధికారులు, భద్రతా సిబ్బంది ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే అప్రమత్తమైన ఎస్పీ సుబ్బరాయుడు, మంత్రి అనితకు ప్రథమ చికిత్స అందించి, గాయమైన చేతికి బ్యాండేజ్ వేశారు.అయితే, చేతికి గాయమైనప్ప టికీ మంత్రి అనిత బ్యాండేజ్‌తోనే తన ప్రస ంగాన్ని పూర్తి చేశారు. గాయం తీవ్రమైనది కాకపోవడంతో అధికారులు, పార్టీ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి, ప్రమాదానికి కారణమైన డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. సాంకేతిక లోపం వల్లే ఈ ప్రమాదం జరిగిందా, లేక నిర్వా హకుల నిర్లక్ష్యం కారణమా అనే కోణంలో దర్యా ప్తు చేపట్టారు. ఈ సంఘటన నేపథ్యంలో వీఐపీ ల భద్రత, కార్యక్రమాల్లో డ్రోన్ల వినియో గంపై నిబంధనలను సమీక్షించనున్నట్లు తెలుస్తోంది.

## ఏపీకి ఉపరాష్ట్రపతి.. స్వాగతం పలికిన నారా లోకేశ

**ఏలూరు జిల్లా**ఏలూరు జిల్లాలో పర్యటిస్తున్న భారత ఉపరాష్ట్ర పతి సీపీ రాధాకృష్ణన్‌దేశంలోనే తొలి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ మొక్కజొన్న విత్తనాన్ని ఆవిష్కరించనున్న ఉపరాష్ట్రపతిఈ కార్యక్రమం లో పాల్గొననున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడుఇది రైతులకు మేలు చేకూర్చే కీలక ముందడుగు అన్న మంత్రి నారా లోకేశ్ ఉపరాష్ట్రపతి రాక సందర్భంగా ఏలూరు, కృష్ణా జిల్లాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు. ఏలూరు జిల్లా ముసునూరు మండలంలో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొనేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గన్నవరం విమానాశ్రయంలో మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పాలుపంచుకోనున్నారు. వివరాల్లోకి వెళితే, ముసునూరు గ్రామంలోని గౌర్మెట్ పాప్‌కార్న్ పరిశ్రమ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా, ఆ సంస్థ



ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన దేశంలోనే మొట్టమొదటి నాన్-జీఎంఓ (జన్యుపరంగా మార్పు చేయని) పాప్‌కార్న్ మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాన్ని ఉపరాష్ట్రపతి లాంఛనంగా ఆవిష్కరిస్తారు. అనంతరం పాప్‌కార్న్ సాగు చేస్తున్న మొక్కజొన్న రైతులను సత్కరించనున్నారు. వ్యవసాయ రంగంలో ఇది ఒక ముఖ్యమైన ఆవిష్కరణగా భావిస్తున్నారు.ఈ పర్యటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఉపరాష్ట్రపతి ఏలూరుకు స్వాగతం పలకడం ఆనందంగా ఉందని తెలిపారు. "రైతుల కోసం ఆవిష్కరణలు, వారికి మరింత విలువను సృష్టించే దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు" అని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.ఉపరాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో అధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి స్వయంగా కార్యక్రమ ప్రాంగ ఓణాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఉపరాష్ట్రపతి భద్రతా సిబ్బంది, ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి, ఏలూరు రేంజ్ ఐజీపీ జీవీజీ అశోక్ కుమార్, ఏలూరు, కృష్ణా జిల్లాల ఎస్పీలతో కూడిన ఉన్నత స్థాయి బృందం అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్ సమావేశం నిర్వహించి భద్రతను సమీక్షించింది. ఉపరాష్ట్రపతి ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి మార్గంలో ముసునూరుకు ప్రయాణమయ్యారు.

## ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం.. నీటిని పొదుపుగా వాడాలి

**శ్రీ సత్యసాయి, ఆగస్టు 24:** జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకున్నాయని, నీటిని పొదుపుగా వాడాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. 15 ఏళ్లుగా ఇలాంటి విపత్క ర పరిస్థితులను చూడలేదని పేర్కొన్నారు. సాగు చేసిన పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో రైతులు పరిస్థితిని అర్థం చేసుకుని, కొత్తగా బోరుబావులు వేయడాన్ని తగ్గించాలని విజ ఞప్తి చేశారు. నీటిని పొదుపుగా వినియోగించుకో వాలని, ప్రస్తుత పరిస్థితుల్లో బోర్ల కోసం పోటీ పడకుండా సహకరించాలని రైతులను కోరారు. తీవ్రమైన ఎల్‌నినో ప్రభావాన్ని అందరూ సమష్టిగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.చెర్లో పల్లి రిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో నింపుతాం.ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే కందికుంట



వెంకట ప్రసాద్ భరోసా ఇచ్చారు. హంద్రీ--నీవా ద్వారా చెర్లోపల్లి రిజర్వాయర్‌కు నీటిని అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెర్లోపల్లి రిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో నీటితో నింపేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో రైతులు అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకోవద్దని, నీటి సంరక్షణలో ప్రభుత్వానికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.